RNI NO:APTEL/2018/76747

# నవతరం

తెలుగు దినపత్రిక

NAVATARAM TELUGU DAILY    ఎడిటర్: శిరిగిరి వరదరాజు

పబ్లిష్: రాజమహేంద్రవరం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి సంపుటి:11 సంచిక: 36    శనివారం, 14-02-2026    పేజీలు:4 వెల:1.00

## నేడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఉత్తరాంధ్ర రైతులను ఆదుకునేందుకు తగు చర్యలు చేపట్టండి...!

శాశ్వత సాగునీరు సమస్యను పరిష్కరించేందుకు తగు నిర్ణయాలు తీసుకోవాలి...!

ఆక్రమిత చెరువు గర్భాల నదీ గర్భాల నీరు పారే గెడ్డలు తదితర ఆక్రమణలను తొలగించేందుకు తక్షణ చర్యలకు....!

సుమారు రెండు దశాబ్దాల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును అమలు చేసే దిశలో తక్షణ ప్రయత్నం చేయాలి..!

నవ చైతన్య యువజన సేవా సమితి ఫౌండర్ చైర్మన్ వరదరాజు శిరిగిరి వినతి!

**నవతరం, విశాఖపట్నం**

ఒక ప్రకటనలో నవచైతన్య యువజనసేవాసమితి ఫౌండర్ చైర్మన్ శిరిగిరి వరదరాజు ఒక ప్రకటన చేస్తూ నేడు జరుగుతున్న శాసనసభ సమావేశాలలో నైనా దీర్ఘ కాలముగా ఉన్నటువంటి దేశ అత్యున్నత న్యాయస్థానం





తీర్పు వెలువడి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న తరుణంలో కూడా ఆంధ్రప్రదేశ్లోనూ ముఖ్యముగా వర్షాధార ప్రాంతమై చిన్న కమతులు చిన్న మధ్య తరగతి రైతులు మాత్రం ఉండి అత్యంత వెనుకబడినటువంటి వలసల ప్రాంతాలుగా గుర్తింపు పొందినటువంటి శ్రీకాకుళం విజయనగరం జిల్లాలలో మరియు విశాఖపట్నంలోని పట్టణము మరియు గ్రామీణ ప్రాంతాలలోను కూడా ఉత్తరాంధ్రలో చెరువు చెరువు గర్భాలు ఆక్రమణలకు గురిగై నీటి నిల్వలు వర్షాకాలంలో పూర్తిస్థాయిలో ఉండకపోవడం వలన తద్వారా పంటలు అనుకూల వర్షాలు లేనప్పుడు ఎండిపోయి రైతులు ప్రతి ఏడు నష్టపోవడం ఆనవాయితీగా మారిపోయింది. గత కొంతకాలంగా. అదే విధముగా నిజముగా పూర్తిస్థాయిలో చెరువులను తీర్చిదిద్దితే ఆక్రమణలు తొలగించి వర్షాకాలంలో పడిన నీరు పూర్తిస్థాయిలో నిల్వఉండి తదనంతరం ఒకపంటకే కాకుండా రెండవ పంట కూడా తక్కువ నీటితో పండే అపరాలుపంటలు పండేందుకుఅవకాశం ఉన్నప్పటికీ ఈ ఆక్రమణలు పుణ్యమా అని కొద్ది మంది రైతులు చేస్తున్న ఈ పని వల్ల వేలాదిమంది నష్టపోవడం జరుగుతూనే ఉంది దీనిపైన గతంలో కూడా ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు విద్యాశాఖ మంత్రి వారికి కూడా ప్రత్యక్షముగాను మెయిల్స్ ద్వారాను పలుమార్లు విన్నవించిననేటికీ తగు చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించలేదు. ఇది న్యాయమైన సామాజిక సమస్య, వేలాదిమంది రైతుల దీర్ఘకాల సమస్య, మరియు భూగర్భ జలాలు పెరిగేందుకు వర్షాకాలంలో పడి నీరు పూర్తి స్థాయిలో నిల్వలు ఉంటే భూగర్భ జలాలు కూడా పెరిగేందుకు అవకాశం లేకపోలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వేలాదిచోట్ల కొన్నిచోట్ల చెరువులను పూర్తిగా కప్పేసి రియల్ ఎస్టేట్లుగాను లేదా ఇతర అవసరాలకు వాడుకోవడం చూస్తూనే ఉన్నాము. అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో ఆక్రమణదారులు ఆక్రమించిన వ్యవసాయ భూములలో వ్యవసాయం చేసుకుంటూ అది నీటిలో మునిగిపోకుండా ఉండేందుకు చెరువు లలో నీరు నిల్వ ఉండకుండా చేసే ప్రయత్నాలు కూడా కొన్నిచోట్ల జరుగుతూనే ఉంది. ఇందుతోపాటు జీవగడ్డలలోను వాటి ఉనికి కోల్పోయాయి. ఏదేమైనా ఆక్రమణలు అనేవి ఓపెద్ద భూతముల భయపెడుతూనే ఉన్నవి. పెద్ద సంఖ్యలో నేడు రాష్ట్రములో పలుచోట్ల పుట్టగొడుగులు పుట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం తగు విధముగా స్పందించి సరైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో రిజర్వుడు భూములు గాని చెరువు గర్భాలు గాని నదీ పరివాహక ప్రాంత గర్భాలు గాని ప్రభుత్వ ఆధీనంలోని భూములు గాని మరి ఉండవు అని చెప్పుటకు అతిశయోక్తి లేదు. అనిఒక ప్రకటనలో ఆందోళన వెల్లబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇది ఏ ఒక్కరి సమస్య కాదు న్యాయమైన దీర్ఘకాల వేలాదిమంది సమస్య కనుక దీనిని పరిష్కరించేందుకు తక్షణచర్యలుగైకొంటుందని ఆశిద్దాం అనినవచైతన్య యువజన సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ శిరిగిరి వరదరాజు ఆశాభావం తెలిపారు.

## ఆలయాలపై నిర్లక్ష్యం చేశారు: పవన్ ఆరోపణలు

అమరావతి: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. గిరి ప్రముఖ వాయులింగ క్షేత్రం శ్రీకాళహస్తిలో ప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఆల



కీలక ప్రాజెక్టుగా భావిస్తున్న గిరి ప్రదక్షిణ రహదారి నిర్మాణాన్ని చేపట్టి రికార్డు స్థాయి వేగంతో పూర్తి చేశారు. 22 కిలోమీటర్ల ఈ రహదారిని శుక్రవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్గా ప్రారంభించారు. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నేరుగా అక్కడ పర్యటించే అవకాశం లేకపోవడంతో మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్గా ప్రారంభిం చారు. సుమారు 8.9 కోట్ల రూపాయల వ్యయంతో మూడు నెలల క్రితం ఈ నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. మహాశివరాత్రి వేడుకలకు ముందుగానే అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పినట్టుగానే, రెండు రోజుల ముందే రహదారిని ప్రారంభిం చడం విశేషం. రహదారిని ప్రారంభిం చిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయాల నిర్వ హణ మరియు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టు తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వం లో జరుగుతున్న అభివృద్ధి పనులు భక్తులకు యాలు వారసత్వం మరియు పురాతన సంపద కు ప్రతీకలని పేర్కొన్నారు. ఆలయాలను పరిరక్షించే విషయంలో గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో ఆలయ వ్యవస్థను నాశనం చేశారని అన్నారు. పాలక మండళ్లు సరిగా పని చేసి ఉంటే అలాంటి తప్పులు జరిగి ఉండేవి కావని అభిప్రాయపడ్డారు. అపచారాలు జరగకుండా చూసుకునే బాధ్యత పాలక మండళ్లపైనే ఉం దన్నారు. ప్రస్తుతం అన్ని ఆలయాలకు పాలక మండళ్లను ఏర్పాటు చేశామని, గత తప్పులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నామని తెలిపారు. చంద్రబాబు, ప్రధాని మోడీ నేతృత్వంలో పాలన ప్రారంభమైన నాటి నుంచి ధర్మ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ఆలయ నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. జగ న్నాథపురంలో లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి ఘాట్‌రోడ్డు నిర్మాణం జరుగుతోం దన్నారు. 22 ప్రధాన దేవాలయాలకు రహ దారులు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌర్ణ మికి శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణ నిర్వహించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.


## జనరిక్ మందులు - బ్రాండెడ్ మందులు

**ఎం.వి.రామారావు, నవతరం, విజయవాడ**

ఒక కొత్త మందును కనుగొనడానికి ఫార్మా కంపెనీలు అనేక పరిశోధనలు చేసి మందును మార్కెట్ లోకి తీసుకొస్తాయి. అందుకు ప్రతిఫలంగా ఆ మందు తయారీ పై ఆ కంపెనీకి కొంత కాలం పాటు (20 సం.లు) పేటెంట్ హక్కులు ఉంటాయి.. అలా తయారు చేసిన మందులను బ్రాండెడ్ డ్రగ్స్ లేదా స్టాండర్డ్ డ్రగ్స్ అంటారు. ఆ మందు యొక్క ఫార్ములా తెలిసినా సరే, దానిని పేటెంట్ ఉన్న కాలంలో వేరే ఎవరూ తయారు చేయకూడదు.. అలా పేటెంట్ లో ఉన్న మందులను ఇతరులు ఎవరైనా తయారు చేసి అమ్మితే వారు శిక్షార్హులౌతారు. అంటే ఆ మందుపై, మొట్ట మొదట తయారు చేసిన కంపెనీకే 20 సంవత్సరాల పాటు (పేటెంట్ హక్కులు లభించిన కంపెనీకి) గుత్తాది పత్యం ఉంటుంది.. నిజానికి ఆ మందును తయారు చేయడానికి అయ్యే ఖర్చుకూ, ఆ మందుపై కంపెనీ వసూలు చేసే అమ్మకపు ధరకు ఏ మాత్రం పొంతన ఉండదు. తయారీ ఖర్చు కంటే మందు యొక్క అమ్మకపు ధర అనేక రెట్లు అధికంగా ఉంటుంది.. ఎందుకంటే 'ఆ మందు తయారీ కోసం "పరిశోధనలు మరియూ క్షేత్ర స్థాయి పరీక్షల (జశ్రీఱఅఱషశ్రీ ఎతీఱఱశ్రీం)" నిమిత్తం మాకు చాలా డబ్బు ఖర్చైందని' సదరు కంపెనీ వాదిస్తుంది.. కాబట్టి ఓ 20 సంవత్సరాల పాటు ఆ మందుపై (ఆ కంపెనీకి) పేటెంట్ హక్కులు కల్పించి, పెట్టుబడి సొమ్మును రాబట్టుకోడానికి, ఆ మందును మొట్టమొదట తయారు చేసిన కంపెనీకి అవకాశం కల్పిస్తుంది ప్రభుత్వం మందు పై మొట్టమొదటి తయారు చేసిన కంపెనీ యొక్క పేటెంట్ కాలం ముగిసిన తర్వాత, అవే కెమికల్స్ ను ఉపయోగించి, అదే ఫార్ములాతో, అదే మందును ఏ కంపనీ అయినా తయారు చేసి, మార్కెట్ లోకి విడుదల చేయొచ్చు.. అలా తయారు చేసిన మందులను "జనరిక్ డ్రగ్స్" అంటారు. జనరిక్ డ్రగ్స్ తయారు చేయటానికి ఫార్మా కంపనీలు ఎటువంటి పరిశోధనలు కాని క్లినికల్ ట్రయల్స్ గాని జరపవలసిన అవసరం లేదు. అందువలన జనరిక్ డ్రగ్స్ ధరలు, బ్రాండెడ్ డ్రగ్స్ ధరలతో పోలిస్తే 30 నుండి 80 శాతం తక్కువ ధరలలో లభిస్తాయి. వీటిపై ముద్రించబడే యం ఆర్ పీ కంటే చాలా తక్కువ రేటుకే వాటిని మనకు అమ్ముతారు.. తక్కువ ధరకు లభిస్తున్నాయి కాబట్టి నకిలి మందులు అని, సరిగా పని చేస్తాయో చేయవో అని భయపడవలసిన అవసరం లేదు. బ్రాండెడ్ మందుల తయారీలో పాటించాల్సిన ప్రమాణాలన్నీ జనరిక్ మందుల తయారీలోను పాటిస్తారు. బ్రాండెడ్ మందులెలా పనిచేస్తాయో, జనరిక్ మందులు కూడా ఖచ్చితంగా అలానే పనిచేస్తాయి.. కాని ప్రజలు జనరిక్ మందులకు అలవాటు పడితే ఫార్మాస్యూటికల్స్ కంపెనీలకూ, ఫార్మా ఎజెన్సీలకూ, మందుల షాపులకూ, ( కొన్ని సందర్భాలలో డాక్టర్లకు కూడా) అందరికీ నష్టమే కదా. అందుకనే జనరిక్ మందులపై, "అవి బ్రాంబెడ్ మందుల్లా పనిచేయవన్న పుకార్లు లేవదీస్తున్నారు.. అది నిజం కాదు జనరిక్ మందులు బ్రాండెడ్ మందులతో సమానంగా పని చేస్తాయి. బ్రాండెడ్ మందులు తయారు చేసే ఫార్మా కంపెనీలు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ద్వారా డాక్టర్లకు తమ బ్రాండెడ్ ఔషధాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వాటిని సూచించమని కోరుతుంటాయి. డాక్టర్ ఎంతమేర రాస్తే.. అంతమేర ప్రతిఫలాలను ముట్టజెబుతాయి. ఈ ఫలాలు ఉచిత విదేశీ పర్యటనలు, చెక్, బహుమతులు ఇలా పలు రూపాలుగా ఉంటాయి. అందుకే బ్రాండెడ్ ఔషధాలు చాలా ఖరీదుగా ఉంటాయి. కొంత మంది వైద్యులు జనరిక్ మందులను సూచిస్తుంటారు. అవి వారి ఆస్పత్రి ప్రాంగణంలోనే లభిస్తాయి. వాటి ధర వాస్తవానికి చాలా తక్కువగా ఉన్నప్పటికీ వాటి మీద మీద ముద్రించబడిన ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కస్టమర్ అడిగితే ఒక 10 శాతం తగ్గిస్తారు. దాంతో కస్టమర్ సంతోషి స్తాడు. కాని ముద్రిత ధర కంటే 50 నుంచి 80 శాతం వరకు తక్కువ ధర ఉంటుంది.




ఉదాహరణనకు జ్వరానికి సాధారణంగా డాక్టర్ వద్దకు వెల్ల కుండానే చాలా మంది వాడే మందు "డోలో 650" (పారసెటమాల్ 650 మి గ్రా.) దీని ధర 15 టాబ్లెట్లకు 29 /- రూపాయలు. ఇదే టాబ్లెట్ ను సిప్లా కంపని "పారాసిప్ 650" పేరుతో తయారు చేసి అమ్ముతుంది , దాని ధర 10 టాబ్లెట్ లకు 18/- రూపాయలు. నిజానికి జనరిక్ మెడికల్ షాపులలో పార సెటమాల్ 650 మి గ్రా. 4.50 /- లకు పది టాబ్లెట్ లభిస్తాయి. నొప్పి నివారణకు వాడే డైక్లో ఫెనాక్ సోడియం ఎస్ఆర్ బ్రాండెడ్ (వోవిరాన్)10 మందుల ధర 51.91. కానీ ఇదే ఔషధం 10 మందుల జనరిక్ ధర జనఔషధి స్టోర్ లో 3.35రూపాయలు మాత్రమే. 100 ఎంఎల్ కాఫ్ సిరప్ బ్రాండెడ్ వి అయితే 33 రూపాయలు పైనే. జనరిక్ దగ్గు మందు జనఔషధి స్టోర్ లో 13 రూపాయలకే లభిస్తుంది. జ్వరం తగ్గడానికి వాడే ప్యారాసిటమాల్ 500 మి గ్రా. 10 మాత్రల ధర బ్రాండెడ్ అయితే 13 రూపాయలు. జనరిక్ అయితే 2.45రూపాయలే. సూక్ష్మంగా చెప్పాలంటే బేసిక్ ఫార్ములా ప్రకారం తయారైన మందును జనరిక్ మందు అంటారు. ఇదే సూత్రంతో కార్పొరేట్ కంపెనీలు పేరు మార్చి మందులు ఉత్పత్తి చేస్తున్నాయి. ధరలో తేడా తప్పితే మందు పనిచేయడంలో ఎలాంటి వ్యత్యాసం ఉండదు. మందు పరిమాణం, రసాయనిక నామం, నాణ్యత ఒక్కటే గానీ.. లేబుల్, దానిపై బ్రాండ్ పేరు మారుతుంది. జనరిక్ మందుల పట్ల సామాన్య ప్రజలకు చాలా అపోహలు అనుమానాలున్నాయి. వాటిని గూర్చి వివరించి ఉపయోగించేలా చేసే వ్యవస్థలు లేవు. ఇటీవల కాలంలో వీటిపట్ల ప్రజలకు కొంత అవగాహన పెరిగింది. కొన్ని రాష్ట్రాలు ముఖ్యంగా తమిళనాడు కేరళలో ప్రభుత్వాలు జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేసాయి. వీటి ఏర్పాటు పై అన్ని రాష్ట్రాలు దృష్టి సారిస్తే పేదలకు మందుల ఖర్చు మిగులుతుంది.




# భావ ప్రకటన స్వేచ్ఛ, జాతీయవాదం: జస్టిస్ ఎపి షా

**అనువాదం: కె.ఉషారాణి**

న్యూఢిల్లీలో ఢిల్లీ హైకోర్టు విశ్రాంత ముఖ్య న్యాయాధిపతి జస్టిస్ ఎ.పి.షా 19 ఏప్రిల్ 2017న ఇచ్చిన ఎమ్.ఎన్.రాయ్ స్మారకోపన్యాసం ఇది. 'ఒక ప్రాంతీయ, స్వార్థపర, సంకుచిత జాతీయవాదం ఈ రోజు ప్రపంచానికి అంతులేని దుఃఖాన్ని, దౌర్భాగ్యాన్ని తెచ్చిపెడుతున్నది. ఒక పిచ్చి, అతిశయోక్తితో కూడిన జాతీయవాద ఉపాసన ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా తాండవిస్తోంది. 1942లో ఎమ్.ఎన్. రాయ్ ఈ మాటలు అన్నారు. మనం ఉంటున్న ఈ కాలానికి ఇవి మరింతగా వర్తిస్తాయి. ఎమ్.ఎన్.రాయ్ మానవతా వాదంతో గాఢంగా ముడిపడిన ఒక ఆలోచనా పరుడు, విజ్ఞుడు, క్రియాశీల తాత్వికుడు. ఆయన భారత జాతీయవాద మౌలికాంశాలను పరిశీలించారు. ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఫాసిజం, నాజీయిజం వ్యాపించిన దృష్ట్యా జాతీయవాదాన్ని మరింత విమర్శనాత్మకంగా పరిశీలించారు.

మొదటి ప్రపంచయుద్ధం తొలినాళ్ళలో ఒక పూర్తి జాతీయవాదిగా రాయ్ భారతదేశాన్ని విడిచిపెట్టారు. ఎన్నో కొత్త అనుభవాలు, ఎంతో పునరాలోచన తరువాత ఆయన ఆలోచనలలో మార్పు వచ్చింది. 1919లో ఆయన మెక్సికోలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. రష్యా వెలుపల ప్రారంభించబడిన మొదటి కమ్యూనిస్టుపార్టీ ఇదే అయి ఉంటుంది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ రెండవ సదస్సు నాటికి లెనిన్ తయారు చేసిన 'జాతీయవాదం, వలసవాద సమస్య' అనే సైద్ధాంతిక పత్రాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే వలసదేశాలలో జాతీయోద్యమాల నాయకులు వర్గపొందికపై ఆయన లెనిన్తో విభేదించారు. ఆ తరువాతి కాలంలో స్టాలిన్, తలలెత్తిన విభేదాల కారణంగా 1930 డిసెంబరులో భారతదేశానికి తిరిగి వచ్చారు. ఆ తరువాత జాతీయవాదం, దాని ఆర్థిక, రాజకీయ పార్శ్వాలను గురించి అనేక రచనలు చేశారు. 1944లో "స్వేచ్ఛా, భారతదేశ రాజ్యాంగం" రాసి, ప్రాథమిక హక్కులపై ఓ ప్రకటన అనే విభాగాన్ని దానికి జతచేశారు. ఆధిపత్యానికి, అణచివేతకు వ్యతిరేకంగా విప్లవం లేవదీ సేహక్కు అతిపవిత్రమైనదని" ఇందులో అభిప్రాయపడ్డారు..

**ఈనాటి పరిస్థితి.**

ఈరోజు ఒక సినిమాహాలులో జాతీయ గీతం ఆలాపించబడుతున్నప్పుడు. మనం తప్పని సరిగా నిలబడాల్సివస్తున్నది. మనం ఏం తినాలో, ఏం తినకూడదో, ఏం చూడాలో, ఏం చూడకూడదో, ఏం మాట్లాడాలో, ఏం మాట్లాడకూడదో ఆదేశించబడుతున్నాం. భిన్నాభిప్రాయాలకు, ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో కల్లోల పడుతున్నాయి. నినాదాలివ్వడం, జండాలు ఎగురవేయడం జాతీయవాదానికి ప్రతీకలవుతున్నాయి. 21 ఏళ్ళ ఓ విశ్వవిద్యాలయ విద్యార్థిని కేవలం తన భావాలను ప్రకటించినందుకే అంత ర్జాలంలో హీనంగా దుర్భాషలకు, బెదిరింపులకు గురి చేయబ డింది. ఏ సమాజంలో అయినా విభిన్న అవలోకనాలు ఉంటాయి. ఒక ఆరోగ్యకరమయిన, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యంలో ఇవి తప్పనిసరేకాదు. అంతర్భాగం కూడా.

ఎఫ్ ఏ పిక్చర్ ఇంటర్నేషనల్ వర్సెస్ సిబిఎఫ్సిలో బొంబాయి హైకోర్టు దీనిని నిర్దిష్టంగా వివరించింది. "ఏ సమాజం అయినా వికసించాలంటే అందులోని అన్ని రంగాలలో భిన్నాభిప్రాయాలు ఉండాలని చరిత్ర మనకు చెప్తున్నది.. మునుపెన్నడూ ప్రశ్నించని సిద్ధాంతాలను ప్రశ్నించడం ప్రత్యామ్నాయ సామాజిక విధానా లకు దారితీస్తుంది. వారి ధైర్యానికొచ్చే గౌరవం మీదే ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంది. అందువలన రాజ్యం అటువంటి భావప్రకటనా స్వేచ్ఛకు గనక అడ్డు తగిలితే దానిని తప్పనిసరిగా గర్హించాలి..

దురదృష్టవశాత్తు ఈ రోజు మన విద్యా సంస్థలపై దాడి జరుగుతున్నది. స్వతంత్ర ఆలోచనలను సమూలంగా నాశనం చేయాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయి. విచారించవలసిన విషయం ఏమంటే ఈ రోజు నేనెంతగానో ప్రేమించే నా దేశంలో ఎవరైనా ప్రభుత్వం అనుమతించే అభిప్రాయాలకు భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉంటే వారిని వెనువెంటనే 'జాతి ద్రోహులుగానూ, జాతి వ్యతిరేకులుగానూ చిత్రిస్తున్నారు. భిన్నాభిప్రాయాన్ని, విమర్శను అణచివేయడానికే ఈ జాతి వ్యతిరేకతను ఉపయోగిస్తున్నారు. అంతకంటే విచారించవలసినది వారిపై రాజద్రోహనేరాన్ని మోపడం.

**జాతీయ వాదం అంటే ఏమిటి ?**

నైజీరియా గొప్ప రచయిత చిమామండ అడిచె "ఒకే కథ ప్రమాదం" అనే రచనలో ఒక ఆలోచనలోని అన్ని పార్శ్వాలనూ వదిలిపెట్టి కేవలం ఒక పార్శ్వాన్నే పట్టుకోవడం గురించి హెచ్చరించడాన్ని మొదటిగా నేను గుర్తుచేస్తున్నాను. 'జాతీయవాదం' ఒక భిన్నమైన పురోగమన భావాలున్న జాతీయ వాదాన్ని, ప్రజలకనువయిన విప్లవ జాతీయవాదాన్ని, మితవాద యుద్ధోన్మాద జాతీయవాదాన్ని ఎలా కలిపివేస్తుందో మృదులా ముఖర్జీ వివరించారు.

హిట్లరు జాతీయ వాదానికి నెహ్రూ, గాంధీల జాతీయ వాదానికి తేడా ఉన్నది. యూరప్ దేశాల జాతీయవాదం ట్రీటీ ఆఫ్ వెసఫలియా రోజుల్లో, సామ్రాజ్య వాదం విస్తరిస్తున్న రోజుల్లో దేశం లోపలే ఆవిర్భవించింది. వారు యూదులు అవ్వొచ్చు. ప్రొటెస్టెంట్స్ అవ్వొచ్చు, దేశంలోని శత్రువులపైనే కేంద్రీకరించింది. కాని భారతదేశంలో జాతీయ వాదం బయట నుండి వచ్చిన వలసపాలనకు వ్యతిరేకంగా ప్రజలందరి కలయిక వలన ఏర్పడ్డ భావన. అందువలన ఇది వలస విధానానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన జాతీయవాదం. ఇక్కడ భారతీయతకు గుర్తింపు మతం, కులం, భాష కాదు, అందరూ కలిసి సమాన హోదాలో స్వేచ్ఛ కోసం నినదించడం. అందువలన జాతీయవాదానికి ఒక ఖచ్చితమైన అర్థం లేదు.

ఎమ్.ఎన్.రాయ్ ఉద్దేశంలో జాతీయవాదం ఒక భౌగోళిక సరిహద్దులలోని వర్గ ప్రాతిపదికతో సంబంధం లేకుండా ఒక సమూహ ప్రజల ఆకాంక్షలను, కోర్కెలను ప్రతిబింబిస్తుంది. తక్కిన ప్రపంచ దేశాల ప్రయోజనాల కన్నా తన దేశ ప్రయోజనాలను ముందుంచుతుంది. 19వ శతాబ్దంలో కూడా దేశాలు ఒకదానికొకటి దూరంగా ఉన్నప్పటికీ ఉమ్మడి ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం జాతీయవాదం పేరుతో అవసరమయింది. ఇప్పుడది స్వార్థపూరితం, సంకుచితం అయిందని, అంతర్జాతీయ సహకారం ఉండాలని ఆయన అభిప్రాయం. వివిధ దేశాల ఆకాంక్షలు ఒకదానికొకటి పరస్పర విరుద్ధంగా ఉండి, జాతీయవాదం అసంబద్ధంగా తయారయింది. ఫలితంగానే ఫాసిజానికి, నాజీయిజం అభివృద్ధికి, అనంతరం రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసింది. అందువలన జాతీయవాదం అంటే పునరుజ్జీవనమని రాయ్ అభిప్రాయం.

మన జాతీయ గీతాన్ని రచించిన రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంతకంటే విప్లవాత్మక భావాలు కలిగి ఉన్నారు. ఆయన దేశాన్ని ప్రేమించడం అంటే జాతి గొప్పతనాన్ని నమ్మడం, సాంస్కృతిక వారసత్వాన్ని కీర్తించడం సంకుచిత దేశ ప్రయోజనాలకు దారి తీస్తుందన్నారు. 1917 లో ఠాగూర్ రాజకీయ, వాణిజ్య ప్రయోజనాలకు మారుపేరైన దేశం ఉన్నత సామాజిక జీవితాన్ని మించిపోతుంది. అది మానవాళికి నష్టం చేకూరుస్తుంది. అందువలన ఆయన దాడిచేసే, ప్రత్యేకతను చాటే జాతీయవాదాన్ని విద్వేషాలకు మూలమయిన, ఎదుటి వారిని ఊహించిగాని, వాస్తవంలో గాని శత్రువుగా చూపేదానిని తిరస్కరించారు.

అందుకు భిన్నంగా పునరుజ్జీవన వాదులు ప్రాచీన భారతదేశ ఔన్నత్యం పైనే దృష్టి పెట్టారు. హిందూ నాగరికతకు ఆర్యజాతే మూలం అంటున్నారు. ఇది సాంస్కృతిక జాతీయవాదానికి దారితీస్తుంది. 'పశ్చిమ' దేశాల పండగలైన వెలెంటైన్స్ డేను జరుపుకోవడం, భార్యభర్తలైనా చేతులు పట్టుకొని నడిస్తే అభ్యంతరకరాలౌతాయి. దాడులు జరుగుతాయి.

మత జాతీయవాదం రెండు దేశాల సిద్ధాంతాన్ని అనుమతిస్తుంది. హిందువుల ఆధ్వర్యంలో అఖండ భారతదేశం ఉండాలని కోరుకుంటుంది. ఇది బ్రిటీష్ వారినుంచి కేవలం హిందువులు మాత్రమే తమ వారసత్వంగా భారతదేశాన్ని పొందే అర్హులన్న నమ్మకం నుండి వచ్చింది. అంటే వారి పితృభూమి, వారి మతరాజ్యం, పుణ్యభూమి. వినాయక్ దామోదర్ సావర్కర్ మాటల్లో "హిందూరాజ్యం, హిందూజాతి, హిందూసంస్కృతి". ముస్లింలు, క్రైస్తవులు దేశ భూభాగంలో భాగస్వాములు కాదు. వారి మతం మరో పవిత్ర ప్రదేశంలో ఉద్భవించింది.

1938లో హిట్లర్ ఓ వెలుగు వెలుగుతున్న రోజుల్లో సావర్కర్ హిట్లర్ విధానాలను న్యాయ సమ్మతమనే భావించేవారు. వారి దేశంనుండి యూదులను తరిమివేయడం గురించి "ఒక దేశం ఆ దేశంలోని మెజారిటీగా ఉన్న ప్రజలదే. జర్మనీలో యూదులను ఏం చేశారు? వారు అల్పసంఖ్యాకులు గనక జర్మనీ నుండి తరిమి వేయబడుతున్నారు." సావర్కర్ ఉద్దేశంలో మైనారిటీలు భారత దేశంలో ఉండాలంటే వాళ్ళ అస్తిత్వాన్ని, ప్రత్యేకతలను కోల్పోవలసినదే. సావర్కర్ యొక్క ఈ అభిప్రాయాన్ని సహజంగానే ఎమ్.ఎన్. రాయ్ వ్యతిరేకించారు. అత్యధికులదే దేశం 'అన్నది' ప్రజాస్వామ్యయుతంగా కనిపించవచ్చు. కాని ఈనాడు భారతదేశంలోని పరిస్థితులను గమనించినట్టయితే 30 శాతంగా ఉన్న ముస్లిమ్లు తమ స్వేచ్ఛను కోల్పోతారు" అని అభిప్రాయపడ్డారు. అందువలననే ఆయన సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని తొలగించి, ఆ స్థానం జాతీయవాదంతో పూరించాలని చెప్పారు. అత్యధిక ప్రజానీకానికి నిజమైన స్వేచ్ఛ అందకపోవడాన్ని వ్యతిరేకించారు. రాయ్ని, ఠాగూర్ గాని మొదటి, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అన్నమాటలని మనం ఇక్కడ గమనించాలి. వారు జాతి ఔన్నత్యం అన్నది యుద్ధాలకు దారితీయడాన్ని చూశారు. స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం అన్న ఫ్రెంచి విప్లవభావాలు ఆశించిన ప్రజలు, నమ్మక ద్రోహానికి గురికావడం చూశారు. ఈ రోజు భారతదేశంలో ఇటువంటి భావాలు కలిగి ఉండడం దైవ దూషణ, రాజద్రోహం కూడా.

భారతదేశం ఒక వైవిధ్యభరిత ఆలోచనలు గల ప్రజలున్నదేశం. వారికి భారతదేశం అంటేనూ, జాతీయవాదం అన్నా, ప్రపంచంలో భారతదేశ స్థానం అన్నా కూడా భిన్నమైన ఆలోచనలు ఉన్నాయి. మనం ఈ విభేదాలను గౌరవించాలి. జాతీయవాదం అంటే, దేశభక్తి అంటే ఉన్న భిన్నాభిప్రాయాలను అణచివేయకూడదు. అలాకాకుండా ఒకే ఆలోచనను, జాతిని గౌరవించే ఆలోచనలను మాత్రమే ఉన్నతమైనదిగా చిత్రించి, తక్కిన భావాలను అంతర్గతంగా, బాహ్యంగా విమర్శించకూడ దంటూ చెబుతుంటే దేశపౌరులను ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని నిలబెట్టినవారమౌతాం. ఇంతకూ దేశమంటే ఏమిటన్న ఒక ముఖ్యప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. దేశాన్ని నిర్దేశించే అంశం నైసర్గిక స్వరూపమా, ప్రజాసమూహమా? మేం భారత ప్రజలం అంటూ మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే దేశాన్ని వ్యతిరేకించినట్టా! ప్రజాప్రయోజనాలను, ముఖ్యంగా మైనారిటీ, అణగారిన ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి ప్రయత్నించటం దేశాన్ని వ్యతిరేకించటమా? ఒక విశ్వవిద్యాలయాన్ని, అందులోని విద్యార్థులందరినీ దేశ ద్రోహులుగా ముద్ర వేయడం సమంజసమేనా? స్వాతంత్ర్య పోరాటం మనకొక దేశాన్ని, ప్రజాతంత్రం, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర హక్కులు, లౌకికతత్వం కలిగిన ఒక రాజ్యాంగాన్ని ఇచ్చిన సందర్భంలో ఈనాటి పరిస్థితులు అత్యంత విచారకరం. పాకిస్థాన్లో లాగా మనదేశంలో మతాధారిత రాజ్యం లేదు. మనకు భావప్రకటనా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యహక్కు ప్రభుత్వం ఇచ్చిన వరమో, ధర్మమో కాదు. మన రాజ్యాంగం కల్పించిన హక్కు ఇది. ఎన్నో సంవత్సరాల భారతప్రజల పోరాటాలు, త్యాగాల ఫలితం.

**వాక్ స్వాతంత్ర్యం: భారత రాజ్యాంగం.**

1922లో గాంధీ యంగ్ ఇండియా పత్రికలో ఒక వ్యాసంలో ఇలా అన్నారు. "మనం మన లక్ష్యాన్ని చేరుకునేలోగా వాక్ స్వాతంత్ర్యం, సమావేశమయ్యే హక్కులను ముందుగా పొందాలి. వీటిని మన ప్రాణాలు ఫణంగా పెట్టయినా పొందాలి." ఇంకొకరిని నొప్పించైనా సరే భావప్రకటనా స్వేచ్ఛ తప్పనిసరిగా పొందవలసిన స్వేచ్ఛ అని గాంధీ అభిప్రాయం, "అది ప్రజలు విప్లవాలు నడిపేందుకు జరిగే చర్చలయినా సరే సమావేశమయ్యే హక్కును గౌరవించాలన్నది" ఆయన అభిప్రాయం. ఇటువంటి ఆలోచనలు ఒక్క గాంధీ గారికే కాదు. రాజారామ్మోహన్ రాయ్ నుండి బాలగంగాధర తిలక్ వరకు స్వాతంత్ర పోరాటం తొలితరం దేశనాయకులందరూ ఈ అభిప్రాయాలనే కలిగి ఉండేవారు. అందువలననే జాతీయోద్యమంలో సామాన్యం పౌరుడికి స్వేచ్ఛనిచ్చే అంశం చేర్చబడింది.

ఈ ఆలోచనలనే రాజ్యాంగ రూపకర్తలు రాజ్యాంగంలో పొందు పరిచారు. ఆరాధనా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో భాగమయినప్పటికీ భావప్రకటనా స్వేచ్ఛ, వాక్స్వాతంత్ర్యం ఆధునిక ప్రజాస్వామ్యానికి మూలస్థంభాలని వారు గుర్తించారు.

మన రాజ్యాంగం ప్రగతిశీల, అభ్యుదయ భావాలు పొందు పరచబడిన భారతీయులందరి ఆకాంక్షలకు భరోసానిచ్చే పత్రం. దీని పీఠికలోనే భారతదేశాన్ని సార్వభౌమ, సోషలిస్టు, లౌకిక ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రతి పౌరుడికి అందుబాటులో ఉండాలని రాసుకున్నాం.

ఫాలీ నారీమన్ ఎత్తి చూపినట్టు, ఈ విధంగా వ్రాసుకున్న సమయంలో రాజ్యాంగసభలో 85 శాతం హిందువులు ఉన్నారు. అత్యధిక శాతం హిందువులున్నప్పుడు కూడా మైనారిటీల, అణగారిన తరగతుల, భిన్నాభిప్రాయాలు కలిగిన వారి ప్రయోజనాలు కాపాడాలని అనుకున్నాం.

భావప్రకటనా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యాలు ప్రజాస్వామ్యానికి పునాదులని సుప్రీంకోర్టు కూడా అనేకసార్లు అభిప్రాయపడింది. స్వేచ్ఛాయుతమయిన రాజకీయ చర్చలు ప్రజలను విద్యావంతులను చేస్తాయని, ప్రభుత్వాన్ని సక్రమమైన దిశలో నడుపుతాయన్న భావాన్ని వ్యక్తపరిచింది.

ఇప్పుడు వాక్ స్వాతంత్రానికే ముప్పు ఏర్పడింది. ఐటచట్టం 66 విభాగం కొట్టివేయబడిందని సంతోషించేలోపే సినిమా హాళ్ళన్నింటిలోనూ జాతీయగీతం వేయాలని, దానికి గౌరవ సూచకంగా అందరూ నిలబడాలన్న తీర్పు వచ్చింది.

ఇప్పుడు ప్రసార మాధ్యమంలో సామాజిక మాధ్యమం ప్రముఖ పాత్ర వహిస్తున్నది. కాని దురదృష్టం ఏమిటంటే ఒక వార్తా ప్రచార సంస్థ ఉద్దేశపూర్వకంగా ఒక తప్పుడు వార్తను ప్రచారం చేయగానే వేలాది మంది జాతి వ్యతిరేకం, దేశభక్తిఅంటూ ప్రజల మధ్య అంతరాలు సృష్టిస్తున్నారు. పెంచుతున్నారు. ఎమర్జన్సీ తరువాత భావప్రకటనా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రాల గురించిన రాజ్యాంగాన్ని సవరించి 19(1) ని తేవడంలో కీలకపాత్ర పోషించిన ప్రసార మాధ్యమాలు ఈ రోజు వాటినే అడ్డుకుంటున్నాయి.

భిన్నాభిప్రాయాలున్న వారిపైన, రాజకీయ కార్టునిస్టులపైన, కార్యకర్తల వారి వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తూ దేశద్రోహం, పరువునష్టం, దూషణ నేరారోపణలు చేయబడుతున్నాయి.

ఇది ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు కలిగిస్తుంది. ఇంతకంటే విచారించదగ్గ విషయం ఏమిటంటే జాతీయవాదం, దేశభక్తి చర్చలు దేశ ప్రజల సామాజిక, ఆర్థిక సమస్యలపై చర్చను వెనక్కునెట్టాయి.

**జాతీయవాదం, దేశద్రోహం.**

క్రితం సంవత్సరం జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని ఘటనల తరువాత ఈ రోజు భారతదేశంలోని ప్రతి వ్యక్తికీ 'దేశద్రోహం' అన్నపదం సుపరిచితమయ్యింది. చారిత్రికంగా చూస్తే తిలక్, గాంధీ బ్రిటీష్ వారి పాలనా కాలంలో దేశద్రోహులుగా శిక్షింపబడ్డారు.

**కొనసాగింపు రేపటి భాగంలో**

# మణినాగేశ్వరపురం ఎత్తిపోతల పథకం తక్షణమే మరమ్మత్తులు చేయాలి..!

**కోటబొమ్మాళి మండలం మణినాగేశ్వరపురం ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు మరియు నేటి వ్యవసాయ మంత్రి తగు చర్యలు తక్షణమే చేపట్టాలి......!**

**ఎండగోవింద ఆధ్వర్యంలో ఈ ప్రాంత రైతుల ఆందోళన.....!**



**నవతరం, కోటబొమ్మాళి**

గత రెండు దశాబ్దాలు మునుపు నుండి "నవ చైతన్య యోజన సేవా సమితి నిరంతర పోరాట ఫలితంతో ఏర్పడిన" తదనంతరం ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. వాస్తవానికి పట్టుపురం నీలం పేట తాటిపర్తి మహాసాహెబ్ పేటతదితర పంచాయతీలకు పూర్తిస్థాయిలో సాగునీరు పరిష్కారం కోసం ఎర్ర కొండపైన ట్యాంకును నిర్మించి నీటిని పంపి చేసే విధముగా తద్వారా ఈ నాలుగు పంచాయతీలకు ఎటువంటి సమస్య లేకుండా తక్కువ ఖర్చుతో పూర్తిస్థాయిలో సాగునీర్ సమస్య పరిష్కరిస్తుంది అని గత రెండు దశాబ్దాలపై చిలుక ఎన్నో విధాలుగా ప్రయత్నాలు నవచైతన్య యువజన సేవా సమితిచేసిన ప్రయత్నం చివరకు ఫలించి అది రాజకీయ ఎత్తుగడలలో భాగముగామణి నాగేశ్వరపురం వద్ద ఏర్పాటు చేసిన నేటి ఎత్తిపోతల పథకం ఆశించిన ఫలితాలను అందించకపోవడంతో సహా ఉన్న కొద్దిపాటి గ్రామాల కైనా నేడు నీటి లభ్యత లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో తక్షణమే సంబంధిత శాఖ మంత్రి తగు చర్యలు చేపట్టి న్యాయం చేయవలసినదిగా వేలాదిమంది రైతులు నేడు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ దృష్టికి తెలియ జేయుచున్నారు. ఈ సమస్యను శాశ్వతముగా ఆశించిన ఫలితాలను అందుకునే విధముగా పరిష్కరించ వలసినదిగా ఈ ప్రాంత రైతులందరూ ముక్త కంఠముతో తెలియ జేయుచున్నారు. మంత్రివర్యులు తక్షణమే దృష్టి సారించి ఎత్తిపోతల పథక ము యొక్క సమస్యను శాశ్వతముగా పరిష్కరించే విధముగా టెక్నికల్ గా ఉన్న లోపాలను సరిచేసి లేదా ఇతర ఏ పద్ధతులు ద్వారానైనా గతంలో ఆశించి ఎదురుచూసిన అన్ని పంచాయతీలకు పూర్తిస్థాయిలో నీరు అందించేందుకుతగుచర్యలు తీసుకోవాలి అని ఈ ప్రాంత రైతులందరూ కోరుతున్నారు. ఆ సిద్ధం ఈ రైతుల కోరికను ప్రభుత్వం తక్షణమే నెరవేరుస్తుందని.

# జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలి...

**నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలి: ఏఐవైఎఫ్ డిమాండ్**

**నవతరం, శ్రీకాకుళం**

ఫిబ్రవరి 12వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో జాబ్ క్యాలెండర్‌పై ప్రకటన చేయాలని, నిరుద్యోగుల సమస్య పరిష్కారంకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ అన్నారు. ఈరోజు శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆఫీసు నందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి నాయకులు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే భర్తీ చేస్తామని చెప్పి, ప్రతి జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న నిరుద్యోగ భృతి ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పనిచేసిన ఏపీ బేవరేజెస్ కార్మికులు, రేషన్ డిపో వాహనాలలో పనిచేసిన కార్మికులకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి ఉద్యోగాలను తీసివేసి రోడ్డు మీద పడేసిందని తక్షణమే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని నెలకు పదివేల రూపాయలు బృత కల్పిస్తామని చెప్పిన కూటమి నాయకులు వాలంటీర్ వ్యవస్థను తీసివేసిందని వెంటనే వాలంటీర్ వ్యవస్థ కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదే ప్రకారంగా ప్రతి సంవత్సరం మెగా




డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పి నిర్వహించకపోవడం వలన డీఎస్సీ అభ్యర్థులకు వయసు పెరిగిందని వారికి వయోపరిమితి 49 సంవత్సరాలకు పెంచాలని, టెట్ మరల నిర్వహించి టెట్ అభ్యర్థులను ఆదుకోవాలని కోరారు. కనీసం ఈ అసెంబ్లీ సమావేశాలలోనైనా నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మంత్రులు, కలెక్టర్ కార్యాలయం ముట్టడించి నిరుద్యోగులకు అండగా ఏఐవైఎఫ్ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ టౌన్ కన్వీనర్ వై వేణు, ఏఐవైఎఫ్ నాయకులు వసంతరావు, అన్నాజీ, శ్రీ నిధి, ఉపేంద్ర, రామోజీ, రామమూర్తి, రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

Printed by SIRIGIRI VARADARAJU, and published by SIRIGIRI VARADARAJU, on behalf of SIRIGIRI VARADARAJU, and printed at : Krathi Publications, D.No.18-11-12/1, Krishna Nagar, ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST. ANDHRA PRADESH STATE - 533 101, Published at : Kranthi Publications, D.No. : 18-11-12/1, Krishna Nagar Ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST, ANDHRA PRADESH STATE - 533101, Editor : SIRIGIRI VARADARAJU, Email: navataramraju@gmail.com, Cell : 9959007255